ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 99
పేజీలు : 3

శుక్రవారం, డిసెంబర్ 19, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఏసీబీకి చిక్కిన సింగరేణి ఆర్ఐ

### ఫామిలీ సర్టిఫికెట్ కు లంచం డిమాండ్



**టీ మీడియా, డిసెంబర్ 18, సింగరేణి (కారేపల్లి)** : ఫామిలీ సర్టిఫికెట్ ఇవ్వటానికి లంచం డిమాండ్ చేసిన సింగరేణి మండలం ఆర్ఐ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్న ఘటన గురువారం కారేపల్లిలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలానికి చెందిన బాధితుడు ఫామిలీ సర్టిఫికెట్ కోసం మీ సేవాలో దరఖాస్తుచేసుకున్నాడు. ఆ దరఖాస్తును జీపీవో ద్రువీకరించి రిపోర్టు ఇచ్చారు. దానిని ఆర్ఐ ద్రువీకరించి పై అధికారికి పార్వడ్ చేయాల్సి ఉంది. ఆ పనికి రెవిన్యూ ఇన్స్పెక్టర్ 2 గా పని చేస్తున్న దౌలూరి శుభకామేశ్వరి దేవి బాధితుడిని రూ.10వేలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీ ఆశ్రయించాడు. ఏసీబీ విచారిస్తున్న సందర్భంగా చెక్ పోస్టు ఎలక్షన్ డ్యూటీలో కూడా బాధితుడిని రూ.10వేలు డిమాండ్ చేసింది.గురువారం బాధితుడు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆర్ఐకు ఫోన్ చేసి నేను కార్యాలయానికి వచ్చానని తెల్పగా ఇంటికి రావాలని ఆర్ఐ చెప్పటంతో బాధితుడు ఆర్ఐ శుభకామేశ్వరి దేవి ఇంటికి వెళ్లి లంచం రూ.10 వేలు ఇస్తుండగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఆర్ఐ చేతులు కలర్ పరీక్ష చేయగా అది పాజిటీవ్ వచ్చిందని, సైంటిఫిక్ ఎవిడెన్స్ క్లియర్‌గా ఉన్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా తాము చేయాల్సిన పనికి సేవా, వస్తు, ధన రూపేనా ప్రతిఫలం అడిగినా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

### యాప్ లో కాదు సొసైటీలో యూరియా సరఫరా చేయాలి

- స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిదన కోటేశ్వరరావు



**టీ మీడియా, డిసెంబర్ 18 , వైరాటౌన్**

రబీ సీజన్ డిసెంబర్ 20 తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ఉపసంహరించుకోవాలని, స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిదన కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో బొంతు రాంబాబు, కొణిదన కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువు రాని రైతులు, స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పొందడం కష్టం అవుతుందని అన్నారు. పంటలకు యూరియా అవసరమైనప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్లు ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుందని అన్నారు. గతంలో లాగా సొసైటీ, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు. వైరా మండలంలో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలని, ఈ సంవత్సరం ధాన్యం దిగుబడి తగ్గిందని, రైతులు స్వంత ట్రాక్టర్లు ద్వారా రైస్ మిల్లులకు ధాన్యం తరలింపుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగరాజు, రేమల్ల నారాయణ, శ్రీరమనేని సీతారామయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి

### -మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
### - అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**టి మీడియా, డిసెంబర్ 18 ,ఖమ్మం** :ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, గురువారం ఖమ్మం నగరం 14వ డివిజన్ గోపాలపురం నందు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన బీటి, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర?ంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాదారులు, రౌడీలను నగరానికి దూరంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుత పాలనలో అక్రమ కేసులు, భూ కబ్జాలు, మట్కా, గంజాయి ఎట్టి పరిస్థితుల్లో ఉండవని మంత్రి స్పష్టం చేశారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతారని, దౌరాగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందని, దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర?ంగా సహకారం అందించాలని మంత్రి కోరారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంట పడి నాణ్యతతో ఎవరు పూర్తి చేయిస్తారో, ప్రజలలో వారికి ప్రాబల్యం పెరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో అటువంటి వారు విజయం సాధిస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఇబ్బందులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా నాయకత్వం పని చేయాలని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని, రాజకీయంగా ఎటువంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదని మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 14వ డివిజన్ నందు 2 కోట్ల 25 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారని, కిలో మీటర్ మేర సిసి డ్రెయిన్, 2 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా, పచ్చదనం పెరిగేలా పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఇరిగేషన్ ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది



### మంత్రి పొంగులేటి
### ప్రజాప్రతినిధుల అభినందన సభ

**టీ మీడియా,డిసెంబర్ 18 , కొత్తగూడెం** : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు.

**కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు**

సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాజకీయాల్లో ఏ



పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాది అని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రలతో వ్యవహరించిందని, కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి

మిగతా 3లో



### ఎంపీడీవో ప్రాణం తీసిన
## ఎలక్షన్ డ్యూటీ..

**టీ మీడియా,డిసెంబర్ 18 , ములుగు** : ములుగు జిల్లా వెంకటాపురం నూగూరు మండలం ఎంపీడీవోగా పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్ బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఎన్నికల సిబ్బంది రెమ్యునేషన్

మిగతా 3లో



# ప్రజల గుండెల్లో గులాబీ జెండా పదిలం

**- మాజీ ఎంపీ నామ**

**టి మీడియా,డిసెంబర్ 18 , ఖమ్మం :** తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలంగా ఉందన్న విషయం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యత, ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఘన విజయం సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి క ృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మరోసారి చూడాలనే ఆకాంక్ష బలంగా ఉందన్నారు. అధికార పార్టీ ఆగడాలకు తట్టుకొని కూడా బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి గెలుపొందిన ప్రజాప్రతినిధుల విజయం అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని అన్నారు. ఒత్తిళ్లు, బెదిరింపులు, అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయమన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా గ్రామాల అభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ పాలనలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని మరింత బలపర్చే విధంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివ ృద్ధి జరిగిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలై గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. అదే అభివ ృద్ధి దిశను కొనసాగించాల్సిన బాధ్యత ఇప్పుడెన్నికైన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.



# ఆదివాసి కోఆర్డినేటర్ శోభన్ బాబుకు కాంగ్రెస్ సన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 18, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూక్య శోభన్ బాబు ఇటీవల ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులై తొలిసారిగా మండల కేంద్రం ఇనుగుర్తి కి గురువారం వచ్చారు.దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ఆయనను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా శోభన్ బాబు మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో పదవి ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పనిచేసే వారిని ఎక్కడ ఉన్న గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందనడానికి తన నియామకం నిదర్శనం అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో సర్పంచి తమ్మడపల్లి కుమార్, ఉపసర్పంచ్ యాదగిరి,పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,నాయకులు రాజేందర్ రెడ్డి, బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య,చెడుపాక యాకయ్య, వల్లముల మురళి, రామ్ సలీం వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ గోవర్ధన చారి మృతి



**-ఎమ్మెల్యే పాయం కన్నీటి నివాళి**

**టి మీడియా, డిసెంబర్ 18 ,అశ్వాపురం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జిల్లేపల్లి గోవర్ధన చారి(50) గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మ ృతిచెందారు. నిబద్ధత గల జర్నలిస్టుగా పేరున్న గోవర్ధన చారి మ ృతి పట్ల పాత్రికేయ లోకం, రాజకీయ ప్రముఖులు దిగ్గ్రాేతి వ్యక్తం చేశారు. ?కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున గోవర్ధన చారికి ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో, కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే, పరిస్థితి విషమించడంతో ఆయన మార్గమధ్యలోనే తుదిశ్వాస విడిచారు.

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాళి**

విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హుటాహుటిన మొండికుంటలోని గోవర్ధన చారి స్వగ ృహానికి చేరుకున్నారు. ఆయన పార్థివ దేహంపై పూలమాల వేసి కన్నీటి నివాళులర్పించారు. గోవర్ధన చారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**కాంగ్రెస్ శ్రేణుల సంతాపం**

అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన చారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మల్లెలమడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, ఆవుల రవి, తూము వీరరాఘవులు, గొల్లపల్లి నరేష్ కుమార్, బారాజు సంపత్, గొడ్ల నాగేశ్వరరావు, తోట అశోక్, మిట్ట ప్రశాంత్, ఏర్పుల నారాయణ, ఉక్కు మహేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



**టి మీడియా, డిసెంబర్ 18 ,నెల్లికుదురు:** పొలం దున్నతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మ ృతి చెందిన ఘటన న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బంజరలో చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురుకు చెందిన హెచ్చు యాకయ్య(42) తమ అత్తగారి ఊరైన శ్రీరామగిరిలో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నాడు.ట్రాక్టర్ డ్రైవర్ గా కొనసాగుతున్న క్రమంలో గురువారం బంజరకు చెందిన చిర్ర మోహన్ రెడ్డి ట్రాక్టర్ నడపడానికి యాక్టింగ్ డ్రైవర్ గా వెళ్ళాడు. బంజరలో పొలం దమ్ము చేస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో దాని కింద పడి అక్కడికక్కడే కన్ను మూశాడు. మ ృతునికి భార్య ఓ కూతురు కుమారుడు ఉన్నారు. రెక్కాడితేనే డొక్కాడని నిరు పేద కుటుంబం యజమానిని కోల్పోవడం తో ఆ కుటుంబం దిక్కులేనిదయింది.

## సింగరేణి గ్రామ సర్పంచ్‌గా మేదరి వీర ప్రతాప్

**కాంగ్రెస్,సిపిఐ(ఎం) పొత్తుతో విజయం**

**టీ మీడియా, డిసెంబర్ 18, సింగరేణి ( కారేపల్లి):** సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన, స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన మేదరి వీర ప్రతాప్(టోనీ)కు సీపీఎం మద్దతు లభించగా, ఆయన 282 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. తీవ్రమైన పోటీ వాతావరణంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందుతూ స్పష్టమైన ఆధిక్యతతో గెలుపొందారు.ఎన్నికల ప్రచారం దశ నుంచే గ్రామ సమస్యలపై ద ృష్టి సారించిన వీర ప్రతాప్, అభివ ృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలుపై హామీలు ఇచ్చారు. ఈ అంశాలే ఆయనకు విజయానికి ప్రధాన కారణం కావటం , సిపిఐ(ఎం) తో పొత్తు పెట్టుకోవడం కూడా విజయానికి మరింత కారణం అయ్యిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఫలితాలు వెలువడిన అనంతరం సింగరేణి గ్రామంలో కాంగ్రెస్, సీపీఎం శ్రేణులు కలిసి సంబరాలు నిర్వహించారు. కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. గెలుపు అనంతరం మేదరి వీర ప్రతాప్ మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధే తన ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాలను కలుపుకొని పాలన సాగిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాధ్యతతో వినియోగిస్తానని , నా విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఈ సందరరేగా ఆయన స్పష్టం చేశారు.



## సర్పంచులను సన్మానించిన పొంగిలేటి

**టీ మీడియా, డిసెంబర్ 18, కల్లూరు**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపు పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులను విడివిడిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ సమాచార శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవరపు నాగమణి, చిన్న కోరుకొండి సర్పంచ్ బూదాటి గీత, పేరువంచ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి, రఘునాథ గూడెం -కుక్క సుధారాణి, ఓబుల్ రావు బంజర -బాలోత్ సుధారాణి, కొర్ల గూడెం -మోదుగు నాగజ్యోతి, లక్ష్మీపురం -రవీందర్ నాయక్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సాధించుకున్న ఉపాధి ని తొలగించే కుట్ర

**వ్య.కా.స ఆధ్వర్యంలో నిరసన**

**టి మీడియా, డిసెంబర్ 18 ,నెల్లికుదురు:** ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసేసే కుట్ర చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఇసాంపల్లి సైజులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేస్తూ, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నెల్లికుదురు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో గురువారం కార్మికులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందరరేగా సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర?యం వలన రాష్ట్రంలో లక్షలాదిమంది ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయాల్లో ఉపాధి చూపాలని పేదలు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు,దళితులు ఐక్యంగా వామపక్షాలు, ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై పోరాడి 2005 లో ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఈ ఉప్పలయ్య శ్రీను వెంకన్న ఐలేష్ శ్రీను ఐలయ్య బిక్షపతి శేఖర్ సంపత్ రవి ఐలయ్య సురేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ రెడ్డి దంపతులను సన్మానించిన భాగం

**టీ మీడియా, డిసెంబర్ 18, కల్లూరు**

మండల పరిధిలోని పేరువంచ భారీ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా కీసర నిర్మల మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పరిమి కృష్ణవేణిని మార్కెట్ కమిటీ చైర్మెన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. సత్తుపల్లి సభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సూచన మేరకు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేసర నిర్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేరువంచ గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలబడి నాపై నమ్మకాన్ని ఉంచి నన్ను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారని, వారి రుణాన్ని తీర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగం ప్రభాకర్ చౌదరి, పేరువంచ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.






## శాంతి భద్రతలకు విఘాతం

## కలిగిస్తే కఠిన శిక్షలు విధిస్తాం

### టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

**టి మీడియా,డిసెంబర్ 18 , మహబూబాబాద్:** సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, రాజకీయ ఉద్రిక్తతలను సృష్టించే చర్యలకు పాల్పడటం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోరని , భవిష్యత్తులో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే, వారిపై కఠినమైన, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు రాజకీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ఉద్దేశంతో, మహబూబాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాస గేటుకు బీజేపీ పార్టీ జెండాలను కట్టారు, అదే విధంగా రాజకీయ వర్గాల మధ్య విబేధాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రచారం చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చినందున ఈ ఘటన కారణంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండటంతో, సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది. ప్రజలు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎంపీడీవో ప్రాణం తీసిన

చెల్లింపు విషయంలో ఎంపీడీవోతో గొడవపడ్డారు.సిబ్బందితో జరిగిన గొడవ కారణంగా ఎంపీడీవో అస్వస్థకు గురికాగా సిబ్బంది ఎటూరునాగారం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ నుండి హనుమకొండలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు ధ ృవీకరించారు.

# గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది

నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. “భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదే” అని ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.

**ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు**

పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీరి?ంచుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావ ృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

**కార్యకర్తలకు భరోసా.. ‘నేనున్నానంటూ’ హామీ**

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. “మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా” అని భరోసానిచ్చారు. త ృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

**హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), ఆదినారాయణ (అశ్వారావుపేట), రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి(కారేపల్లి) మండల నూతన సర్పంచులు



**టీ మీడియా, డిసెంబర్ 18, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలలో గెలుపొందిన సర్పంచ్ ల వివరాలు ఇలా ఉన్నాయి.1. కారేపల్లి :మేదరి వీర ప్రతాప్ (టోని) (కాంగ్రెస్)2. భాగ్యనగర్ తండా: బానోత్ హీరాలాల్ (కాంగ్రెస్)3. గేట్ కారేపల్లి : పూసం ఎల్లయ్య (కాంగ్రెస్)4. గంగారం తండా : నూనావత్ కిరణ్ కుమార్ (స్వతంత్ర)5. నాను నగర్ తండా :మాలోత్ విజయ కుమారి (కాంగ్రెస్)6. కోమట్లగూడెం :ఎర్రిపోతు జయసుధ (కాంగ్రెస్)7. తొడితలగూడెం : బానోత్ ప్రియాంక (స్వతంత్ర)8. విశ్వనాథపల్లి :ఇస్లావత్ రాజు (కాంగ్రెస్)9. గుట్ట కింద గుంపు: ఉండం రాఘవులు (కాంగ్రెస్)10. మంగలి తండా: ధారావత్ వెంకటేశ్వర్లు (కాంగ్రెస్)11.అప్పాయిగూడెం: దండు ప్రవీణ్ (స్వతంత్ర)12. ఎర్రబోడు :ఈసాల అలివేలు మంగ (కాంగ్రెస్)13. గుంపెళ్ళ గూడెం: గుగులోత్ క ృష?వేణి (కాంగ్రెస్)14. పోలంపల్లి : ధారావత్ హేమలత (కాంగ్రెస్)15. పాత కమలాపురం: తేజావత్ బాబురావు (కాంగ్రెస్)16. రేగులగూడెం : ఈసం మూతి వీరస్వామి (కాంగ్రెస్)17. మొట్లగూడెం: పొడుగు పెంటయ్య (కాంగ్రెస్)18. చీమలపాడు: మాలోత్ లలిత (కాంగ్రెస్)19. మాణిక్యారం: భూక్యా పద్మ (కాంగ్రెస్)20. సూర్యతండ : బానోత్ రాందాస్ (కాంగ్రెస్)21. రావోజీ తండా :భూక్య బాలు (కాంగ్రెస్)22.పాటి మీద గుంపు :గుగులోత్ సుజాత (కాంగ్రెస్)23. పేరుపల్లి: బానోత్ పద్మావతి (కాంగ్రెస్)24. గాదెపాడు: భూక్యా రంజిత్ కుమార్ (కాంగ్రెస్)25. గేట్ రేలకాయలపల్లి : కేశోత్ మంగ (కాంగ్రెస్)26. బాజుమల్లాయిగూడెం : కోరం కోటమ్మ (సిపిఐ)27. కొమ్ముగూడెం: కల్తి భద్రయ్య (కాంగ్రెస్)28. సీతారాంపురం: మూడ్ కిషోర్ (స్వతంత్ర)29. చిన్నమడంపల్లి :బానోత్ పద్మ (కాంగ్రెస్)30. జైత్రం తండా: మూడు జయంతి (బిఆర్ఎస్)31. భజ్యా తండ: వాంకుడోత్ హనుమంతరావు (కాంగ్రెస్)32. మాదారం: అజ్మీర ఉమారాణి (కాంగ్రెస్)33. రేలకాయలపల్లి: తేజావత్ శిరీష (కాంగ్రెస్)34. దుబ్బ తండ : ఆంగోత్ మత్రు ( కాంగ్రెస్)35. ఉసిరికాయలపల్లి: గుగులోత్ వరలక్ష్మి (కాంగ్రెస్)36. కమలాపురం: వడ్డే ఆదిలక్ష్మి (కాంగ్రెస్)37. వెంకటియా తండ: బానోత్ బూలి (కాంగ్రెస్)38. గిద్దవారిగూడెం: వీసాల వెంకటేశ్వర్లు ( (కాంగ్రెస్)39. టేకులగూడెం: గుమ్మడి సందీప్ :సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ40. బోటి తండా: భూక్యా తులిశ్యా (స్వతంత్ర)41. కొత్త తండా: ధారావత్ మంగీలాల్ (బి ఆర్ ఎస్) గెలుపొందారు.

# సింగరేణి మండలం లో ఉపసర్పంచ్‌లు



**టీ మీడియా, డిసెంబర్ 18, సింగరేణి (కారేపల్లి) :** సింగరేణి మండలంలో ఉపసర్పంచ్‌ల ఎన్నికను గురువారం అదికారులు నిర్వహించారు. ఎన్నికలు జరిగిన 35 పంచాయతీలకు సంబంధించి ఉపసర్పంచ్‌లు అధికారులు ప్రకటించారు. అప్పాయిగూడెం ఉపసర్పంచ్‌గా ఎట్టి సంధ్యారాణి, భాగ్యనగర్‌తండా గుగులోత్ బిక్కులా, బాజుమల్లాయిగూడెం పోతురాజు ఉపేంద్ర, భజ్యాతండా భూక్యా మోహన్‌రావు, చీమలపాడు గుజ్జర్లపూడి స్వాతి, చిన్నమడెంపల్లి ఎజ్జు స్వర?లత, దుబ్బతండా భూక్యా బాబి, గాదెపాడు నన్నెబోయిన ఉపేందర్, గంగారంతండా తేజావత్ శ్కైలజా, గేటుకారేపల్లి కందుల శ్రీనివాసరావు, గేటురేలకాయలపల్లి ధర్మసోత్ కోటేష్, గుంపెళ్లగూడెం భూక్యా శంకర్, గుట్టకిందిగుంపు మహమ్మద్ ప్రవీణ్,జ్కైత్రాంతండా పోలెబోయిన నర్సింహరావు, కోమట్లగూడెం జాగటి మౌనిక, కొమ్ముగూడెం పూనెం రమ, మాధారం బానోత్ మంగ, మంగళితండా బానోత్ మల్సూర్, మాణిక్యారం భూక్యా సునిత, మొట్లగూడెం తాటి రామారావు, నానునగర్‌తండా దారావత్ లాలు, పాత కమలాపురం బానోత్ స్వాతి, పాటిమీదిగుంపు తాటి మంజుల, పేరుపల్లి మల్లెల పావని, పోలంపల్లి గుగులోత్ సర్వన్, రావోజితండా పొదెం సావిత్రి, రేగులగూడెం ఆవుల సత్యనారాయణ, రేలకాయలపల్లి జర్పుల కస్నా, సీతారాంపురం మర్సకట్ల నాగేశ్వరరావు, సింగరేణి పెద్దమ్మ భాగ్యలక్ష్మి, సూర్యతండా దారావత్ సునిత, తొడితలగూడెం దొనకొండ సుస్మిత, ఉసిరికాయలపల్లి పొడుగు విజయ, విశ్వనాధపల్లి బమ్మల ధనమ్మ, ఎర్రబోడు కడియాల రమాదేవి లు ఎన్నికైనారు. వీరికి అధికారులు ధృవీకరణ పత్రాలు అందజేశారు.

# మున్నేరుపై చెప్టా రోడ్డును తొందరగా పూర్తి చేయాలని వినతి

- సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన
- సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

**నవతెలంగాణ-ఖమ్మం**



కాలువొడ్డు మున్నేరుపై చెప్టా రోడ్డును తొందరగా పూర్తి చేసి నగర ప్రజలకు, గ్రామీణ ఖమ్మం ప్రాంత వాసులకు వెంటనే అందుబాటులో తీసుకుని రావాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్ అండ్ అధికారులకు సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరానికి అత్యంత ప్రధానమైన రహదారిగా కాలువొడ్డు మున్నేరు పాత బ్రిడ్జి ఉందని, ఇప్పుడు నూతన బ్రిడ్జి తీగల వంతెన పేరుతో సంవత్సరాల తరబడి నిర్మాణాన్ని చేపట్టడంతో ట్రాఫిక్ కష్టాలు బాగా పెరిగాయని, పాత బ్రిడ్జి పై రాకపోకలను బంద్ చేయడం జరగటంతో ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ వాహనదారులు దీనివలన ద్విచక్ర వాహనాలు అలాగే ఆటో డ్రైవర్లు చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఖమ్మం రావాలంటే కరుణగిరి బ్రిడ్జి నుంచి చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని, కాలవొడ్డు మున్నేరుపై చెప్టా రోడ్డును తొందరగా పూర్తి చేస్తే వాహనదారులకు ఇబ్బంది ఉండదని తెలిపారు.

వెంటనే చెప్టా రోడ్డును పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి తేవాలని కోరారు. మున్నేరు వరద కూడా తగ్గటంతో చప్టా రోడ్ ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులపై రోడ్ రహదారుల అధికారులు, కార్పొరేషన్ కమీషనర్, మేయర్ దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, నాయకులు ఎస్కే నాగులు మీరా, షేక్ హిమామ్, మెహిరెన్నసా బేగం తదితరులు పాల్గొన్నారు.